నెక్కొండ మార్కెట్‌కు మూడు రోజులు సెలవు

నెక్కొండ, ఫిబ్రవరి 25: నెక్కొండ వ్యవసాయ మార్కెట్ మూడు రోజులు సెలవు ప్రకటించినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి తెలిపారు. బుధవారం మహాశివరాత్రి, గురువారం జాగరణ, శుక్రవారం అమావాస్య కావడంతో బంద్ ఉం టుందని పేర్కొన్నారు. మార్చి 1న శనివా రం యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్

ఘనంగా వార్షికోత్సవాలు

నెక్కొండ, ఫిబ్రవరి 25: నెక్కొండలోని ఆదర్శపాఠశాలలో మంగళవారం వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ప్రణయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఎంఈవో రత్నమాల, ట్రైనీ ఎస్సై మహేశ్, వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్, గ్రామ కార్యదర్శి మహమూద్, ఉపాధ్యాయులు శేఖర్, నాగమణి, స్వప్నశ్రీ, అశోక్ పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాశ్

బీపీ, షుగర్ పరీక్షలు చేయాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 25: మండలంలోని గ్రామాల్లో 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ బీపీ, షుగర్ పరీక్షలు చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో ఐ.ప్రకాశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీ, మల్లంపల్లి పల్లె దవాఖానను తనిఖీ చేశారు. సెంటర్‌లో సిబ్బంది హాజరు, రికార్డులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ టీబీ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలన్నారు. గర్భిణులకు ప్రతి నెల ఇంటికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయాలన్నారు. వైద్యాధికారి కిరణ్‌రాజ్, సిబ్బంది సలోమి, సాంబయ్య, సబిత పాల్గొన్నారు.

చింతచెట్టు కొమ్మ పడి ఒకరు మృతి

రవి (ఫైల్)

నర్సంపేట, ఫిబ్రవరి 25: మండలంలోని మాధన్నపేట ఎస్సీ కాలనీలో చింతచెట్టు కూలి ఒకరు మృతిచెందిన ఘటన మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సుంచు రవి(42) –గంగ దంపతులకు ఇద్దరు సంతానం. కూతురు శ్రీవాణి, కుమారుడు శివప్రసాద్ ఉన్నారు. కూలీ పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఉదయం రవి గ్రామ శివారులోని చింతచెట్లు నరికే కూలీ పనికి వెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు చింతచెట్టు పెద్ద కొమ్మ అతడిపై పడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
jobs Apply Now!
★లేడీ టెలికాలర్స్, బ్యాగ్‌రౌండ్ పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ సత్య శారద

ఖిలావరంగల్, ఫిబ్రవరి 25: వేసవిలో తాగునీటి ఎద్దడి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ కలెక్టరేట్‌లో మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీలను అరికట్టాలన్నారు. చేతిపంపులను తక్షణమే మరమ్మతు చేయించాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో, మండల ప్రత్యేక అధికారులు సెల్‌ఫోన్ల ద్వారా రోజువారీగా కాన్ఫరెన్స్ నిర్వహించి నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వరంగల్‌లోని జీడబ్ల్యూఎంసీ పరిధితోపాటు వర్ధన్నపేట నియోజవకర్గ ప్రజలకు ధర్మసాగర్ రిజర్వాయర్ నుంచి, నర్సంపేట నియోజకవర్గం ప్రజలకు పాలేరు రిజర్వాయర్ నుంచి నీటి సరఫరా జరుగుతుందన్నారు. జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే మాట్లాడుతూ ధర్మసాగర్ నుంచి తాగునీరు సరఫరా అవుతోందన్నారు.

పోచమ్మమైదాన్: దేశాయిపేట ఫిల్టర్‌బెడ్ పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యశారద

వరద కాల్వ పనుల పరిశీలన

గ్రేటర్ వరంగల్ 34వ డివిజన్ శివనగర్‌లో వరద కాల్వ నిర్మాణ పనులను కలెక్టర్ సత్యశారద కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పరిశీలించారు. స్ట్రాం వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనులతో చివరి పాయింట్ వరకు నీటి సరఫరాలో కొంత అంతరాయం జరిగినప్పటికీ స్థానికుల అవసరాల మేరకు బల్దియా నుంచి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

ఫిల్టర్‌బెడ్ తనిఖీ చేసిన కలెక్టర్

పోచమ్మమైదాన్: వరంగల్ దేశాయిపేటలోని ప్రతాపరుద్ర ఫిల్టర్‌బెడ్‌ను కలెక్టర్ సత్యశారద మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె ఫిల్టర్‌బెడ్‌ను కలియదిరిగి నీటి శుద్ధీకరణ, తాగునీటి సరఫరా తీరు పరిశీలించారు. ధర్మసాగర్ నుంచి ఫిల్టర్‌బెడ్‌కు ఎంత రా వాటర్ చేరుతుంది? నీటి శుద్ధీకరణకు ఎంత నిష్పత్తిలో రసాయనాలు కలుపుతున్నారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీపీవో కల్పన, జడ్పీ సీఈవో రాంరెడ్డి, బల్దియా ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్‌వో రాజారెడ్డి, డీఈ రాజ్‌కుమార్, ఎంహెచ్‌వో రాజేశ్, ఈఈ శ్రీనివాస్, డీఈ రాజ్‌కుమార్, శానిటరీ సూపర్‌వైజర్ భాస్కర్, ఏఈలు హరికుమార్, మొజామిల్ పాల్గొన్నారు.

జిల్లాలో బర్డ్ ఫ్లూ లక్షణాలు లేవు

ఖిలావరంగల్: జిల్లాలోని పౌల్ట్రీ ఫాంలలో బర్డ్ ఫ్లూ లక్షణాలు లేవని కలెక్టర్ సత్యశారద అన్నారు. బర్డ్ ఫ్లూపై అపోహలు, ముందస్తు చర్యలపై కలెక్టరేట్‌లో మంగళవారం రాత్రి పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు ఏర్పాటు చేసి, బర్డ్ ఫ్లూ ప్రబలకుండా పర్యవేక్షించాలని సూచించారు. ఇప్పటివరకు బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదన్నారు. జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినితానాజీ వాకాడే, డీఎఫ్‌వో అనుజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, పశు సంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, డీపీవో కల్పన, డీఎంహెచ్‌వో సాంబశివ రావు పాల్గొన్నారు.

లేఅవుట్ కమిటీ సమావేశం

జిల్లాలోని లేఅవుట్ అనుమతుల కోసం కలెక్టర్ సత్యశారద అధ్యక్షతన కమిటీ సమావేశం జరిగింది. బల్దియా పరిధిలో ఒకటి, నర్సంపేట మున్సిపల్ పరిధిలో రెండు లేఅవుట్ అనుమతుల కోసం ప్రతిపాదనలను పరిశీలించి అనుమతులు మంజూరు చేశారు. కమిషనర్ అశ్విని తానాజీవాకాడే, అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీటీసీపీ జ్యోతి. అదనపు కమిషనర్ జోనా, బల్దియా సీపీ రవీందర్ పాల్గొన్నారు.

కొత్తవాడలో పేలుడు శబ్దం

భయాందోళనలో కాలనీవాసులు

ఇంట్లో పేలిన ప్రదేశం

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 25: వరంగల్ కొత్తవాడలోని ఓ ఇంట్లో మంగళవారం రాత్రి పేలుడు శబ్దం రావడంతో కాలనీవాసులు భయాందోళనకు గురయ్యారు. అందరూ నిద్రిస్తున్న సమయంలో పేలుడు శబ్దం విని ఒక్కసారి ఉలిక్కిపడి లేచి బయటికి పరుగులు తీశారు. తేరుకుని మట్టెవాడ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు చేరుకుని పేలుడు శబ్దం వచ్చిన ఇంటిని పరిశీలించారు. యజమాని కుమారస్వామి ఆ ఇంటిని ఖాళీగా ఉంచి, హనుమకొండలో నివసిస్తున్నాడు. ఇంటి తాళం స్థానిక మెకానిక్ పాషాకు ఇచ్చాడు. అతడు కెమికల్స్‌తో పేలుడు పదార్థాలు తయారు చేస్తున్నట్లు స్థానికులు అనుమానిస్తున్నారు.

దైవ సన్నిధానంలో మానసిక ప్రశాంతత

గణేశ్‌కుంట తండాలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తండావాసులతో మాజీ మంత్రి ఎర్రబెల్లి

రాయపర్తి, ఫిబ్రవరి 25: దైవ సన్నిధిలో మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని గణేశ్‌కుంట తండాలో దుర్గామాత, అభయాంజనేస్వామి విగ్రహాలు, బొడ్రాయి ప్రతిష్ఠాపన వార్షికోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్, పార్టీ శ్రేణులతో కలిసి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు భక్తిభావం పెంపొందించుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, పూస మధు, లేతాకుల రంగారెడ్డి, బాషబోయిన సుధాకర్, మునావత్ చత్రూనాయక్, సుధాకర్, వెంకటేశ్, రవినాయక్, మునావత్ రాధా, మునావత్ సుజాతనాయక్ పాల్గొన్నారు.

మహాశివరాత్రి వేడుకలకు ఎర్రబెల్లికి ఆహ్వానం

సంగెం: మండల కేంద్రంలోని సంగమేశ్వరాలయంలో మహాశివరాత్రి వేడుకలకు హాజరు కావాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆహ్వానించారు. సంగెం మాజీ సర్పంచ్ గుండేటి బాబు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోడూరి సదయ్య, జాగృతి నాయకులు మునుకుంట్ల చందు, మెట్టుపెల్లి కొమురయ్య ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

తూర్పుకోటలో పరామర్శ

ఖిలావరంగల్: తూర్పుకోటకు చెందిన బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేశ్ నానమ్మ కందిమల్ల మల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందింది. విషయం తెలిసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంగళవారం చేరుకొని మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. చింతం రమేశ్, అచ్చ రాజేశ్, సంతకాల మురళీకృష్ణ, గన్నారపు చిరంజీవి, బిల్ల భగత్‌వర్మ, మేకల అనిల్, సతీష్, విజయ్, బేర నరేందర్ ఉన్నారు.

కాంగ్రెస్ నాయకులు బెదిరిస్తున్నారు

ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్

నర్సంపేట, ఫిబ్రవరి 25: కాంగ్రెస్ నాయకులు తనను బెదిరింపులకు గురి చేస్తున్నారని ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్ తెలిపారు. మంగళవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధి మాధన్నపేట రోడ్డు సర్వే నంబర్ 111/1/91, 111/1/92లో రామ అనసూర్యదేవి వద్ద 2019 జనవరిలో ఆరు ఎకరాలు కొనుగోలుకు అగ్రిమెంట్ చేసుకున్నట్లు తెలిపారు. బయనాతో కలిపి మొత్తం రూ.1.60కోట్లు ఇప్పటివరకు ఇచ్చినట్లు చెప్పారు. భూమి కొలత వేయగా 3.30 ఎకరాలు మాత్రమే తేలిందని, మిగతా నగదును రిజిస్ట్రేషన్ రోజు ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. ప్రొహిబిటెడ్ లిస్టులో ఉన్న భూమిని హైకోర్టులో రిట్ పిటిషన్ 2022లో వేసి తాను ఉత్తర్వులు పొందినట్లు పేర్కొన్నారు. ఆతర్వాత భూ యజమానురాలు రామ అనసూర్యదేవి మృతిచెందిందగా, వారసులైన రామచంద్రమోహన్‌తో పాటు కుటుంబ సభ్యులను సంప్రదించా రిజిస్ట్రేషన్‌కు సహకరించలేదన్నారు. ఆ భూమిని ఇతరులకు అమ్మేందుకు ప్రయత్నించగా జిల్లా కోర్టులో సివిల్ దావా వేశానని స్పష్టం చేశారు. ఈక్రమంలో అధికార పార్టీకి చెందిన పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఓర్సు తిరుపతి, పెండెం రామానంద్, పంబి వంశీకృష్ణ సదరు భూమిలో దౌర్జన్యంగా చొరబడి బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. భూమి స్వరూపం మార్చొద్దంటూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ రామచంద్రమోహన్, స్వరూప, పృథ్వీ, స్వప్న, వైద్యం అన్నపూర్ణ, అడ్డగట్ల అపర్ణ, రామ ప్రియాంక, రామ జ్యోష్ణ, అధికార పార్టీ నాయకులు ఓర్సు తిరుపతి, పెండెం రామానంద్, పంబి వంశీకృష్ణతో కలిసి ఈనెల 19న భూమిపైకి దౌర్జన్యంగా వచ్చి మేకులు పాతి, ముగ్గ పోసి ప్లాట్లు చేసి ఇతరులకు అమ్మే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కుటుంబ సభ్యులతో అక్కడి వెళ్లి నిలదీయగా సదరు వ్యక్తులు, అధికార పార్టీ నాయకులు బెదిరిస్తున్నారని పేర్కొన్నారు.

బొడ్రాయి ఉత్సవాలకు విరాళం అందజేత

ఏకేతండావాసులకు రూ.30వేల నగదు అందజేస్తున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు

రాయపర్తి, ఫిబ్రవరి 25: మండలంలోని అవుసులకుంట తండాలో బొడ్రాయి ఉత్సవాలకు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మండలంలోని మైలారం గ్రామానికి చెందిన పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి రూ.30వేలు విరాళంగా అందజేశారు. తండాకు గిరిజనులు మంగళవారం ఆయనను స్వగృహంలో కలిసి బొడ్రాయి ఉత్సవాలకు సహకారం అందించాలని కోరారు. దీంతో తన శ్రీ రాజరాజేశ్వరీ ఫార్చ్యూ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ (ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్) నుంచి సంస్థ ప్రతినిధి లేతాకుల రంగారెడ్డి ద్వారా రూ.30వేలు అందజేశారు. బీఆర్ఎస్ మండల నాయకులు రంగు కుమార్, పూస మధు, గుగులోత్ జాజునాయక్, గజవెల్లి ప్రసాద్, మునావత్ వెంకన్న, మాలోత్ వసుంధర్‌నాయక్, హలావత్ రమేశ్, మునావత్ రవి, బోడ పీర్యానాయక్, సంకినేని ఎల్లస్వామి పాల్గొన్నారు. కాగా, మండలంలోని దుబ్బతండా జీపీ పరిధి బడితండాకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త డాంగి నర్సింహ భార్య దళి అనారోగ్యంతో మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులను అందజేశారు. పరుపాటి రవీందర్‌రెడ్డి, దేదావత్ వెంకన్న, జగన్‌నాయక్, మాణిక్ చంద్, దేదావత్ ఉపేందర్, మేఘ్యానాయక్, రవి, హరిలాల్, వెంకన్న పాల్గొన్నారు.

కార్పొరేట్ వర్గాల చేతుల్లో దేశ రాజకీయాలు

- సీపీఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ
- వరంగల్‌లో పార్టీ శత వసంతాల ప్రదర్శన, సభ

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 25: దేశ రాజకీయాలు కార్పొరేట్ వర్గాల చేతుల్లో బందీ అయ్యాయని సీపీఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ అన్నారు. సీపీఐ వంద ఆవిర్భావ వేడుకల సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ ఇస్లామియా కాలేజీ గ్రౌండ్ నుంచి పోచమ్మ మైదాన్ మీదుగా అబ్నూస్ ఫంక్షన్ హాల్ వరకు మంగళవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి మేకల రవి అధ్యక్షతన సభలో ఆయన మాట్లాడారు. మతోన్మాద పార్టీల మెడలు వంచడం ఎర్రజెండాలతో సాధ్యమని, పేదల ఉద్యమాలను మోదీ, అమిత్‌షా ఏడు జన్మలెత్తినా అణిచివేయలేరని తెలిపారు. పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మావోయిస్టులు పార్టీ పంథా మార్చుకుని, ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేయాలన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ విజయసారథి, కర్రె భిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు టి.వెంకట్‌రాములు, పంజాల రమేశ్, షేక్‌జాన్ బాసుమియా, పనాస ప్రసాద్, బుస్స రవీందర్, గుండె బద్రీ, ఏలేందర్, కేత రాజు, ఉప్పలయ్య, దండు లక్ష్మణ్, గన్నారపు రమేశ్ పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

మద్యం మత్తులో ఆత్మహత్యాయత్నం

వరంగల్ చౌరస్తా, ఫిబ్రవరి 25: మద్యం తాగి వాహనాన్ని నడుపుతూ పట్టుబడిన వ్యక్తి ఆత్మహత్యా యత్నం చేసిన ఘటన మంగళవారం జరిగింది. వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మకూరు మండలం నీరుకుల్లకు చెందిన మామిడి రఘుపతి కొత్తవాడలో నివసిస్తున్నాడు. మద్యం తాగి బైక్ నడుపుతుండగా వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డాడు. పోలీసులు బైక్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. తన బైక్ ఇవ్వాలని నడిరోడ్డుపై కూర్చొని స్టేషన్‌రోడ్డులో కొన్న పురుగులమందు తాగేందుకు ప్రయ త్నం చేశాడు. ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ చెన్నూరి దేవేందర్ మందుడబ్బాను కాలితో తన్నాడు. ట్రాఫిక్ పోలీసులు కుటుంబసభ్యులకు సమాచారం అందించి బైక్ అప్పగించారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

ఖిలావరంగల్: ఈనెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కోసం జిల్లాలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ సత్యశారద తెలిపారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్‌లో బ్యాలెట్ పేపర్ల పరిశీలన, పోలింగ్ సామగ్రి, పోలింగ్ కేంద్రాలవారీగా పంపిణీ తీరును కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ తుది ర్యాండమైజేషన్ నిర్వహించి 13 పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని కేటాయించారు. ఆమె మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో 2,352 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా, 13 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ నిర్వహణపై పీవో, ఓపీవోలకు ఇప్పటికే మాస్టర్ ట్రైనర్లతో రెండు దఫాలుగా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఓటింగ్ సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు బుధవారం సాయంత్రంలోగా చేరుకొని గురువారం పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను నల్గొండలోని రిసెప్షన్ సెంటర్‌కు చేర్చనున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలి

వరంగల్, ఫిబ్రవరి 25 : ఇంటింటి నుంచి స్వచ్ఛ ఆటో కార్మికులు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అన్నారు. మంగళవారం నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వడంలో సహకరించాలని కోరారు. స్వచ్ఛ ఆటోల లాగ్ బుక్‌తోపాటు డ్రైవర్లకు లాగ్ బుక్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. సీఎంహెచ్‌వో రాజారెడ్డి, ఎంహెచ్‌వో రాజేశ్, శానిటరీ సూపర్‌వైజర్ భాస్కర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గోల్కొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లలో నిర్ధిష్ట లక్ష్యాలను సాధించాలి

పన్నుల వసూళ్లలో నిర్ధిష్ట లక్ష్యాన్ని సాధించాలని సీడీఎంఏ శ్రీదేవి ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ఆమె మున్సిపల్ కమిషనర్లతో వీసీ నిర్వహించారు. పన్నుల వసూళ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. పన్నుల వసూళ్లు వేగవంతానికి పలు సూచనలు చేశారు. కార్పొరేషన్ నుంచి కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే పాల్గొని బల్దియా పరిధిలో పన్నుల వసూళ్ల పురోగతిని సీడీఎంఏకు వివరించారు. ఈ ఏడాది పన్నుల లక్ష్యం రూ.117.26కోట్లు కాగా ఇప్పటివరకు రూ.51.91కోట్లు వసూళ్లు చేసినట్లు వివరించారు. మొండి బకాయిదారులకు ఇప్పటికే రెడ్ నోటీసులు జారీ చేశామని తెలిపారు. పన్నుల వసూళ్లపై విస్తృత ప్రచారంతో పాటు బకాయిదారులకు మెసేజ్‌లు పంపిస్తున్నట్లు వివరించారు. పెద్ద మొత్తంలో ఉన్న బకాయిదారుల వద్దకు బృందాలుగా వెళ్లి వసూళ్లు చేస్తున్నామని తెలిపారు. అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, రాజేశ్వర్ పాల్గొన్నారు.

వివరాలను అడగ్గా నక్కలపల్లిలోని ఇటుక బట్టీలో పని సామగ్రి పారేసి పారిపోతున్న బాల కార్మికులు (వృత్తాల్లో)

అధికారులు హెచ్చరించినా మారని తీరు

ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న బాలకార్మికులు

కరీమాబాద్, ఫిబ్రవరి 25: పలకా బలపం పట్టాల్సిన చేతులు ఇటుక బట్టీల్లో మట్టి పిసుకుతూ బాల కార్మికులుగా కొనసాగుతున్నారు. దూర ప్రాంతాల నుంచి బతుకుదెరువు కోసం వచ్చిన పేద కుటుంబాలకు చెందిన బాలలతో ఇటుకబట్టీల యజమానులు పనిచేయిస్తున్నారు. చైల్డ్ వెల్ఫేర్ అధికారులు, మామునూరు పోలీసులు సంయుక్తంగా ఇటుకబట్టీల యజమానులు, కూలీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి పిల్లలతో పని చేయిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించినా మార్పు రావడంలేదు. కొందరు అధికారులు ఇటుకబట్టీల యజమానులకు సహకరిస్తున్నారని తెలుస్తోంది. ఇటుకబట్టీల్లో పనిచేస్తున్న కూలీల వివరాలు ఇవ్వాలని కోరినా యజమానులు పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. కాగా, సీడబ్ల్యూసీ వసుధను వివరణ కోరగా ఇటుక బట్టీల్లో పిల్లలతో పనిచేయిస్తున్నట్లు తమ దృష్టికి రాగా, పనిచేయించొద్దని యజమానులకు చెప్పామని పేర్కొన్నారు. చిన్నారులను బడికి పంపే ప్రయత్నాలు చేస్తున్నామని, తరుచూ తనిఖీలు చేపడుతున్నామని చెప్పారు.

కేజీబీవీలో స్టడీమెటీరియల్ పంపిణీ

నల్లబెల్లి, ఫిబ్రవరి 25: కేజీబీవీలోని పదో తరగతి నిరుపేద విద్యార్థినులకు తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక కార్యకర్త బట్టు సాంబయ్య సహకారంతో తహసీల్దార్ ముప్పు కృష్ణ మంగళవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. పాఠశాల ప్రత్యేక అధికారి సునీత, ఆర్ఐ కార్తీక్, ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సైబర్‌క్రైమ్‌పై వ్యాసరచన పోటీలు

సంగెం, ఫిబ్రవరి 25: మండల కేంద్రంలోని కేజీబీవీలో మంగళవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో బాలిక సాధికారిత, సైబర్‌క్రైమ్‌పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆరో నుంచి పదో తరగతి వరకు పాల్గొన్నారు. విజేతలకు రీజినల్ అధికారి వెంకటాచారి పదో తరగతి విద్యార్థిని సింధుజకు ప్రథమ, ఆర్.అశ్వితకు ద్వితీయ, అమూల్య తృతీయ బహుమతులు అందజేశారు. సంగెం శాఖ మేనేజర్ సుల్తానా వెంకయ్య, పాఠశాల ప్రత్యేకాధికారి నీలిమ పాల్గొన్నారు.

హాస్టల్ వెల్ఫేర్ అధికారుల సమస్యలు పరిష్కరించాలి

వసతి గృహ అధికారుల సంఘం నూతన కమిటీ ప్రతినిధులు

ఖిలావరంగల్, ఫిబ్రవరి 25: హాస్టల్ వెల్ఫేర్ అధికారుల సమస్యలు పరిష్కరించాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల రాంకిషన్ అన్నారు. మంగళవారం టీఎన్జీవోస్ భవనంలో తెలంగాణ వసతి గృహ అధికారుల సంఘం సర్వ సభ్య సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ టీఎన్జీవోస్ యూనియన్ కింద అనేక విభాగాల యూనియన్లు పనిచేస్తున్నాయని తెలిపారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ గౌస్ మాట్లాడుతూ హాస్టళ్లలో మెనూకు సరిపోయేలా ఉద్యోగులను పెంచాలన్నారు. టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు గద్దెల రాజు, దుర్గారావు, వెలిశాల రాజు, రవికుమార్, సత్యనారాయణ, వీరన్న, జోసెఫ్, రేఖారాణి, ఇందిరా, కృష్ణవేణి, హరిత, స్నేలత పాల్గొన్నారు. కాగా, తెలంగాణ వసతి గృహ అధికారుల సంఘం జి